## క్లుప్తంగా

### యాదాద్రిలో వసంతోత్సవం



హోలీ సేవ నిర్వహిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం వసంతోత్సవం, హోలీ వేడుకను వైభవంగా నిర్వహించారు. ప్రథమ ప్రాకారంలో శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, చిలుకల పేర్లు వేశారు.అనంతరం ఆలయ తిరు, మాఢ వీధుల్లో హోలీ సేవను ఊరేగించారు. అనంతరం ప్రథమ ప్రాకారంలో శ్రీస్వామి, అమ్మవార్ల సేవను వేంచేపు చేసి వేద పారాయణం నిర్వహించారు. భక్తులకు వసంతోత్సవం, హోలీ విశిష్టతను వివరించారు. ఆ తర్వాత రంగు చల్లుకొని వేడుక జరిపించారు.

**సంప్రదాయ పూజలు..**

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో మంగళవారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. సింధూరంతో అభిషేకించి, తమలపాకులతో అర్చించారు. అనంతరం నైవేద్యాన్ని ఆరగింపుగా పెట్టారు. ప్రధానాలయం, విష్ణు పుష్కరిణి, శివాలయం, పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాల వద్ద ఉన్న ఆంజనేయస్వామికి భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలోనూ సుప్రభాతం, అభిషేకం, అర్చన, శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, జోడు సేవలు నిర్వహించారు.

### బీజేపీలో పలువురు చేరిక

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన పలువురు మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎస్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీజేపీలో చేరారు. కార్యక్రమంలో భీమార్జున్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, కుందూరు శేఖర్ రెడ్డి,వెంకటాచారి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

### కరపత్రం విడుదల

సంస్థాన్ నారాయణపురం : ఈ నెల 13న నిర్వహించే కవయిత్రి మొల్ల(మొల్లమాంబ) విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం కుమ్మరి సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, సంజీవ, బోడ్డుపల్లి గాలయ్య, లారి భిక్షం, అంజయ్య, భిక్షం, వీరేశం, శంకర్, వెంకటేష్, కృష్ణ, అంజయ్య తదితరులున్నారు.

### ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు ఆయనకు మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీ చెక్కును సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయనవెంట వట్టిపల్లి సిద్దులు, సత్తయ్య, మల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన



నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలో సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానాగూడెం వరకు జరుగుతున్న అండర్ డ్రెయినేజీ పనులను మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీ పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాంధీనగర్‌లోని ప్రధాన నాలాను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### పాటల సీడీ ఆవిష్కరణ

రామన్నపేట : చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కవి అక్కెనపల్లి భీష్మాచారి రచించిన మల్కాపురం 'మామ కూతురా..' అనే జానపద పాటల సీడీ మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్రా భిక్షంరెడ్డి, ప్రవీన్ పాల్గొన్నారు.

### బీమా సౌకర్యం కల్పించాలి

బొమ్మలరామారం : అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రజా సంఘాల జేఏసీ మైలారం జంగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎ.మైలారం సుదర్శన్, నర్సింహ, రమేష్ వట్టిపల్లి సుదర్శన్, రాజు, రాంబాబు, నరేందర్, యాదయ్య పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ఎస్సీకాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో కంకల కృష్ణయ్య, లింగయ్య, వెంకన్న, ప్రవీణ్, లచ్చయ్య, నర్సింహ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నపెద్దా అంతా కలిసి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో యువతీ, యువకులు నృత్యాలు చేస్తూ రంగులు పూసుకున్నారు. వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భూదాన్‌పోచంపల్లి : రంగులు చల్లుకుంటున్న యువకులు



భువనగిరి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి రంగులు పూస్తున్న చిన్నారులు



యాదగిరిగుట్ట : మున్సిపల్ చైర్‌పర్సన్ సుధకు రంగులు పూస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



భువనగిరి : హోలీ వేడుకల్లో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి



ఆత్మకూరు(ఎం) : రంగులు పూసుకుంటున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : రంగులు చల్లుకుంటున్న నేతాజీ యువజన సంఘం నాయకులు



చౌటుప్పల్ : ఉట్లు కొడుతున్న యువకులు



భువనగిరి : సెల్ఫీ దిగుతున్న యువతులు



భువనగిరి : అరుంధతి యూత్ ఆధ్వర్యంలో..



బీబీనగర్: కొండమడుగులో..



వలిగొండ : రంగులు పూసుకుంటున్న యువకులు



రాజాపేట : రఘునాథపురంలో..



సంస్థాన్ నారాయణపురంలో..



మోత్కూరులో..



బొమ్మలరామారంలో..



మోటకొండూర్‌లో..



ఆలేరురూరల్: హోలీ వేడుకల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లి గ్రామంలో..



భువనగిరి : హోలీ ఆడుతున్న చిన్నారులు



తుర్కపల్లిలో..



రామన్నపేట : హోలీ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ శిరీష



భువనగిరి : రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



భూదాన్‌పోచంపల్లి : హోలీ వేడుకల్లో చేనేత టై అండ్ డై అసోసియేషన్ సభ్యులు

## ఆమె కోసం క్లినిక్

**ప్రతి మంగళవారం పూర్తిగా మహిళలకే వైద్యం**

- మొదటి విడతలో గుండాల, బీబీనగర్‌లో ఆరోగ్య మహిళా సెంటర్లు ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు
- జిల్లా కేంద్ర ఆస్పత్రిలోనూ హెల్ప్ డెస్క్



జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్




సాక్షి,యాదాద్రి : మహిళా ఆరోగ్యంపై మరింత దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. మహిళా దినోత్సవం సందర్భంగా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇల్లాలి ఆరోగ్యం.. ఇంటికి వెలుగు అన్న కోణంలో వారు తరుచుగా ఎదుర్కొనే సమస్యలు, వాటివల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి 'ఆరోగ్య మహిళ' పేరుతో వైద్యసేవలు, సలహాలు, సూచనలు అందజేయాలని నిర్ణయించింది. ఇందుకోసం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 100 క్లినిక్‌లను ప్రారంభించనుంది. తొలి విడతలో జిల్లాలో బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మహిళల కోసం కేటాయించారు. గుండాలలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీబీనగర్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు. ఆయా కేంద్రాల్లో ప్రతి మంగళవారం పూర్తిగా మహిళలకే వైద్యసేవలు అందిస్తారు.

**చేయనున్న వైద్య పరీక్షలు**

మహిళల కోసం కేటాయించిన గుండాల, బీబీనగర్ పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటర్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేస్తారు. అలాగే బీపీ, షుగర్, సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ల స్క్రీనింగ్, రక్తహీనత, థైరాయిడ్, అయోడిన్ లోపంపై నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. వీటితో పాటు హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీమెడికేషన్స్ కౌన్సిలింగ్‌లు ఉంటాయి. గర్భకోశస్త, లైంగిక, మూత్రనాళ ఇన్ఫెక్షన్, రుతుక్రమం, పోషకాహార లోపం, క్యాన్సర్, తక్కువ బరువు మొదలైన సమస్యలపై పరీక్షలు చేయనున్నారు.

**ప్రత్యేక యాప్‌లో నమోదు**

బాలికల నుంచి వృద్ధురాలి వరకు పరీక్షలు నిర్వహిస్తారు. రెఫర్ చేసిన కేసులను భువనగిరిలోని జిల్లా కేంద్ర అస్పత్రికి పంపిస్తారు. ఇక్కడికి వచ్చిన వారికోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. వారి ఆధార్‌కార్డు వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య మహిళ యాప్‌లో పొందుపరుస్తారు. ఇక్కడ మరోసారి టి-హబ్‌లో 57 రకాల వైద్య పరీక్షలు చేస్తారు. ప్రస్తుతం టీ-హబ్ ఇంకా ప్రారంభ కానందున అప్పటి వరకు గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు పంపుతారు. అక్కడ క్యాన్సర్ ఉన్నట్లు అనుమానం వస్తే మ్యామోగ్రామ్ పరీక్ష చేస్తారు.

**మహిళారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను గుర్తించడం ద్వారా వైద్యం చేయడానికి వీలు చిక్కుతుంది. రోగాలను తొలి దశలో గుర్తిస్తే నయం చేయడం సులువుగా ఉంటుంది.అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరుతో మహిళలకు ప్రతి మంగళవారం ఉచితంగా వైద్య పరీక్షలు చేయాలని నిర్ణయించింది. తొలి విడతలో జిల్లాలోని రెండు పీహెచ్‌సీల్లో ఆరోగ్య మహిళా సెంటర్లు ప్రారంభిస్తున్నాం. భవిష్యత్‌లో అన్ని చోట్ల మహిళలకు వైద్యం అందిస్తాం.

–డాక్టర్ మల్లికార్జున్, జిల్లా వైద్యాధికారి

## ఆడపిల్లల భవిష్యత్ కోసం ఒంటరి పోరాటం

- భర్త అనారోగ్యంతో మృతి చెందినా కుమార్తెలను చదివిస్తున్న భాగ్యలక్ష్మి



తన ఇద్దరు కుమార్తెలతో కొంగరి భాగ్యలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి: అసలే వారిది పేద కుటుంబం. భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. అయినప్పటికీ అధైర్యపడకుండా కుటుంబభారాన్ని నెత్తిన ఎత్తుకొని తన ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్న ఓ తల్లి విజయగాథ ఇది.. పోచంపల్లి పట్టణ కేంద్రంలో చేనేత కార్మిక కుటుంబానికి చెందిన కొంగరి శ్రీహరి, భాగ్యలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీహరి ఓ ప్రైవేట్ కంపెనీలో కూలీ పనులు చేస్తుండగా, భాగ్యలక్ష్మి బీడీలు చుడుతూ కుటుంబాన్ని పోషించేవారు. అనారోగ్యంతో శ్రీహరి 10 ఏళ్ల క్రితం మృతిచెందాడు. దీంతో ఇద్దరు ఆడపిల్లల బాధ్యత భాగ్యలక్ష్మిపై పడింది. అయినా అధైర్యపడకుండా ముందుకు సాగింది. చిటికీలు కడుతూ దానిపై వచ్చే ఆదాయంతో ఇద్దరు పిల్లలను చదివిస్తుంది. ప్రస్తుతం పెద్ద కుమార్తె సౌజన్య హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుండగా, చిన్న కుమార్తె సుమశ్రీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. తన పిల్లలు ప్రయోజకులయ్యే వరకు ఎంతటి కష్టానికైనా వెనుకడుగు వేయనని భాగ్యలక్ష్మి చెబుతోంది.

## కుమారుడిని ఉన్నత స్థానంలో చూడాలని..



కుమారుడితో అండాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన పొనగాని అండాలు గృహిణి. పదో తరగతి వరకు చదువుకుంది. 1994లో రోడ్డు ప్రమాదంలో ఆమె భర్త సత్యనారాయణ మృతిచెందాడు. భర్త చనిపోయే సమయానికి ఏడాది వయస్సు గల బాబు ఉన్నాడు. భర్త మరణంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో మిషన్ కుడుతూ జీవనం వెళ్లదీసింది. కుమారుడు జయచందర్‌కి ఉన్నత చదువులు చదివించాలన్న పట్టుదలతో చాలా కష్టపడింది. అతడి ప్రాథమిక విద్యను తనకు తోచినంతలో స్థానికంగానే పూర్తి చేయించింది. ఉన్నత విద్యను హైదరాబాద్‌లో చదివించింది. పీజీ పూర్తిచేసిన జయచందర్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని గిరిధారి హోమ్స్‌లో ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కుమారుడిని ఉన్నత చదువులు చదివించి పలువురు మహిళలకు ఆదర్శంగా నిలిచింది. గ్రామస్తులు జయచందర్ తల్లి అండాలుకు అంగన్‌వాడీ టీచర్‌గా అవకాశం కల్పించడంతో ప్రస్తుతం ఆమె అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తుంది.

## మహిళలే ప్రజా ప్రతినిధులు, అధికారులుగా..

గుండాల : మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళలే అధికంగా ఉన్నారు. మండలంలో మొత్తం 20 మంది సర్పంచ్‌లుండగా వారిలో పది మంది సర్పంచ్‌లు మహిళలే ఉన్నారు. 9 మంది ఎంపీటీసీలకు 5గురు మహిళా ఎంపీటీసీలు ఉన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో మహిళా ప్రజాప్రతినిధులు పోటీ పడి పాలన సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎంపీపీగా తాండ్ర అమరావతి, జెడ్పీటీసీగా కోలుకొండ లక్ష్మి, తహసీల్దార్ జ్యోతి, మండల వైద్యాధికారి హైమావతి, పశు వైద్యాధికారి ప్రత్యూష, ఏఓగా లావణ్య ఉన్నారు.

## వైభవంగా కల్యాణ మహోత్సవం



పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దంపతులు



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారు జామున స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కమల దంపతులు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, కె.ప్రకాష్‌రాయుడు, నార్మూల్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు చింత వరలక్ష్మి దంపతులు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు రమేష్, కల్యాణ్ చక్రవర్తి, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజు, యాదయ్య, వెంకన్న, మత్స్యగిరి, శ్రీను, సంతు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న డైరెక్టర్

బీబీనగర్ : 52వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ సహకారంతో బీబీనగర్ ఎయిమ్స్‌లో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా ప్రారంభించారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డికి నివాళి



భూదాన్‌పోచంపల్లి : మాధవరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి : నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



చౌటుప్పల్ : మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 23వ వర్ధంతిని మంగళవారం పట్టణంలో టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్‌గుప్తా, సీనియర్ నాయకులు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, నాయిని విద్యాసాగర్, మాటూరి శ్రీనివాస్, చుంచు నరేందర్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంతో పాటు దేశ్‌ముఖి, ఇంద్రియాల గ్రామాల్లో మంగళవారం దివంగత మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాధవరెడ్డి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, మాజీ ఎంపీపీ కామిరెల్లి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కె.భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, బత్తుల శ్రీశైలంగౌడ్, నోముల మాధవరెడ్డి, సామల మల్లారెడ్డి, మల్లేశ్, మల్లారెడ్డి, దేవేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పెంటయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో దివంగత మాజీ హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండు వద్ద ఉన్న కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ హన్నుభాయ్, సిలివేరు నర్సింహ, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మారగోని అశోక్, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, కంది లక్ష్మారెడ్డి, ఊదరి నర్సింహ, శేఖర్, సువర్ణ, అంజయ్య, మల్లేష్, వెంకటేశం, రవి, బాలరాజు, మల్లేష్, నరహరి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని సంగం గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, రాంరెడ్డి, లింగస్వామి, కృష్ణ, శివయ్య, వెంకటేష్, రవి, ప్రభాకర్, సతీష్, వెంకటేష్, నాగార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.